04082024-DIS-04_Layout 1 8/4/2024 2:51 AM Page 1



'వేదిక' పేజీ కోసం సమకాలీన అంశాలపై వ్యాసాలను
ఈ చిరునామాకు పంపించండి. మీ వ్యాసం 700 పదాలకు మించకుండా ఉండాలి.
చిరునామా: 8-2-603, 1/7,8,9 కృష్ణాపురం, రోడ్ నం.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.
e-mail: editpage@ntnews.com

# ముగ్గురు కాలజ్ఞానుల వచనాలు

*గొప్పవారు చెప్పే మాటలు వృథా పోవు. ప్రతి శతాబ్దానికి ఒక కాలజ్ఞాని పుట్టి, ముందు జరుగబోయే విషయాలు చెప్తుంటారు. 16వ శతాబ్దపు ఫ్రెంచ్ దేశ జ్ఞాని, 17వ శతాబ్దపు భారతదేశ జ్ఞాని, 20వ శతాబ్దపు బల్గేరియా దేశానికి చెందిన జ్ఞాని ఒకే మనిషి గురించి చెప్పిన మాట మాత్రం మనల్ని ఆశ్చర్య చకితుల్ని చేయకమానదు.*

కనకదుర్గ దంటు
89772 43484

ఫ్రెంచ్ నాత్రదాము, భారతీయ బ్రహ్మంగారు, బల్గేరియా బాబా వంగా వివిధ శతాబ్దాలకు చెందినా, ముగ్గురూ ఒకే గొప్ప మేధావి, జ్ఞాని గురించి పొగడటం ఆశ్చర్యం కదా! ఇంకా సంతోషమేమిటంటే ఆ మహా మనీషి మన తెలుగు వాడవడం! రెండు రాష్ట్రాల తెలుగు ప్రజలకు ఈ పాటికి తెలిసిపోయే ఉంటుంది, ఆ మనిషి ఎవరో! పేరు చెప్పనక్కర లేదు. గొప్పవాళ్ల పనులు ప్రపంచానికి తెలుస్తాయి కాబట్టి. చార్మినార్ ఎక్కడుందీ, తాజ్‌మహల్ ఎవరు కట్టారన్న విషయాలు తెలియని వెర్రివాళ్లు ఉంటారా? అలాగే ఆ పెద్దమనిషి చేసిన గొప్ప పనులు చెప్తే చాలు, అంతటి ఆలోచన చేసిన మేధావి ఎవరో ఠక్కున చెప్తారు పసిపిల్లలయినా. మళ్లీ ప్రత్యేకంగా పేరు చెప్పాల్సిన అవసరం ఏముంది?

ప్రపంచస్థాయిలో గొప్ప స్థానాల్లో ఉన్నవారిని ఆయా పనులు చేయమని ఎవరు చెప్పారు? సుందర్ పిచాయ్, సత్య నాదెళ్ల ఆయా కోర్సులు చేసి జీవితంలో అంత ఎదగటానికి, అసలు ప్రపంచంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగం అంతపైకి రావటానికి కారణం ఆయనే కదా? ముఖ్యమంత్రి హోదాలో 1995-2004 మధ్య అన్నిసార్లు అమెరికా, సింగపూర్ వెళ్లి వాళ్లకు అద్భుతమైన ఆలోచనలు ఇచ్చి రాకపోతే ఈ పాటికి అగ్రరాజ్యం అడుక్కుంటూ ఉండేది కదా? మైక్రోసాఫ్ట్ అధినేత ఇండియా వచ్చి మరీ కృతజ్ఞతలు ప్రకటించి వెళ్లారు కదా ఈ మేధావికి! ఇప్పుడు కేపాల్ బైడెన్‌ను తప్పుకొని కమలా హారిస్‌కు అవకాశమివ్వమని చెప్తే ఆయన అలాగే చేశాడు కదా! అలాగే 2020లో మన ప్రపంచ మేధావి, ఐటీ ఆద్యుడు, కంప్యూటర్, సెల్‌ఫోన్ కనిపెట్టిన మేధావి బైడెన్‌ను పోటీ చేయాలని చెప్పబట్టే కదా ఆయన 2020లో అమెరికా అధ్యక్షుడిగా గెలిచింది. ప్రపంచానికే ఇంత మంచి సలహాలివ్వగలిగిన జ్ఞానవంతుడు తన సొంత రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ను వదులుతాడా?

1978లో రాజకీయాల్లోకి రాకముందు తిరుపతిలో చదువుకుంటూ, తిరుమల తిరుపతి దేవస్థానం వారికి స్కూళ్లు, కాలేజీలు, విశ్వవిద్యాలయాలు తెరవమని సలహా ఇచ్చినందువల్లనే కదా ఇప్పుడు తిరుపతిలో అన్ని విశ్వవిద్యాలయాలు, వేద విశ్వవిద్యాలయంతో సహా స్థాపింపబడ్డాయి? ఇక రాజకీయాల్లోకి వచ్చి మంత్రి పదవి పొందాక రాష్ట్రానికి, ముఖ్యంగా తెలంగాణ ప్రాంతంలో ఎన్నో పాఠశాలలు ప్రారంభించి చదువును ఈ ప్రాంతానికి పరిచయం చేశారు. ఇక ఇక్కడ వాటికన్ సిటీ అంత అందంగా హైటెక్ సిటీ కట్టారు. ఇంక అప్పటిదాకా మూలబడి ఉన్న హైదరాబాద్ సైబరాబాద్‌గా ప్రపంచఖ్యాతి చెందింది. తర్వాత ఆలోచన రైతుల గురించి! వారికి వ్యవసాయానికి నీళ్లు ఎలా ఇవ్వాలా అని ఆలోచన చేశారు. ఠక్కున కాళేశ్వరం లాంటి

అద్భుతమైన ఆలోచన వచ్చింది. వెంటనే హెలికాప్టర్ వేసుకుని వెళ్లి 'దేవాదుల' అన్న అద్భుతమైన ప్రాజెక్టుకు ప్రారంభోత్సవం చేశారు. అది కాళేశ్వరం లాగ ప్రపంచంలో లేనటువంటి ఎత్తిపోతల పథకంగా తీర్చిదిద్దాలని ఆయన ఆలోచన. దాని ననుసరించే తర్వాత ముఖ్యమంత్రి అయిన కేసీఆర్ కాళేశ్వరం రూపొందించారు మరి!. ఆలోచనకు ఆద్యుడు మాత్రం ముగ్గురు కాలజ్ఞానులు చెప్పిన గొప్పవాడే కదా!

ఇక తర్వాత సమస్య ఉద్యోగాలు. వీటి విషయంలో మన మేధావికి తట్టిన ఆలోచన ఇంక ఎవ్వరికీ తట్టదు. పూర్తి సమయంలో చేసి శాశ్వత ఉద్యోగులుగా ఉద్యోగ విరమణ చేస్తే, వారికి పూర్తి స్కేలు, మాటిమాటికి ఇంక్రిమెంట్లు, ప్రమోషన్లు, పైగా రిటైర్ అయ్యాక జీవితకాలం పింఛన్లు! ఎంత దండగ ఖర్చు ప్రభుత్వానికి!

**అందుకే ఒక కొత్త స్కీము కనిపెట్టాడు ఆ మహా మేధావి! ఉద్యోగాల ప్రకటనలు, ఇంటర్వ్యూలు, రిక్రూట్మెంట్లు, ఆ ఖర్చు ఏమీ లేకుండా సరళంగా "Hire and Fire" అనే పథకాన్ని ప్రవేశపెట్టాడు. ఇంత చక్కటి పేరు పెట్టడానికి ఎంతమంచి ఇంగ్లీషు రావాలి. మన మేధావికి రానిది ఏముంది చెప్పండీ! ఆ పథకంలో ఉద్యోగార్థులనెవరినైన ఒక పూర్తి సమయం బదులు పార్ట్‌టైమ్ ఉద్యోగిగా తీసుకుంటారు. దీనివల్ల చాలా లాభం. ఒక శాశ్వత ఉద్యోగి జీతం 40,000/- అయితే ఆ పనికి ఇద్దరిని 10,000 జీతం కింద ఇచ్చి తీసుకున్నా 20,000/- మిగులుతాయి కదా! నిజంగా ఎవ్వరికైనా తట్టిందా ఇంత పొదుపు పథకం! వారు చేసినన్నాళ్లే ఆ జీతం, ఎదుగూ బొదుగూ అక్కర్లేదు, పింఛన్ లేదు, ప్రభుత్వానికి ఎంత లాభం?**

చివరిగా సామాన్య ప్రజల కష్టాల్లో తాగునీరు, కరెంటు అతిముఖ్యమైనవి. నీళ్లకు లోటు లేకుండా ప్రైవేటు వాటర్ సప్లయింగ్ కంపెనీలు చాలా వచ్చాయి వారి కాలంలో! ఎంతమందికి దానివల్ల ఉపాధి దొరికి ఉండవచ్చు! వేలల్లో ఉండవచ్చు. ఇక కరెంట్ రాష్ట్ర ప్రజలందరికీ 24 గంటల సప్లై ఉండాలన్న ఆలోచనకు ఆద్యుడు కూడా ఆ జ్ఞానవంతుడే కదా! అయితే ఆలోచన చేశారు కానీ, ఆచరణలో పెట్టడానికి 2004 ఎన్నికల్లో ఆయన పార్టీ ఓడిపోయి అవకాశం లేకుండాపోయింది. అయితే ఆయన తర్వాత ముఖ్యమంత్రి గారు 'ఇస్తా ఇస్తా' అంటూనే ఇళ్లకు 9 గంటల కట్, పరిశ్రమలకు రెండు రోజుల పవర్ హాలీడే మాత్రం ఇచ్చారు. అయితే దానివల్ల ఆ పరిశ్రమల సొంతదారుల భార్యలు, పిల్లలు చాలా సంతోషించారు. ఎప్పుడూ బిజీగా ఉండే కుటుంబపెద్దలు వారాంతంలో రెండు రోజులు తమతో గడుపుతారు కదా అని. అలాగ నీళ్లు, ఉద్యోగాలు ఇవ్వక మొదటి మేధావి మనుష్యులకు, ముఖ్యంగా రైతులకు పని తగ్గిస్తే, 2004 నుంచి 2009 దాకా ఉన్న ముఖ్యమంత్రి కరెంట్ కట్‌చేసి పారిశ్రామికులకు, ఇంట్లో నిరంతరంగా పనిచేసే ఆడవారికి పని తగ్గించారు. నిజానికి ఇన్ని విషయాలలో అంత మేధస్సు చూపించిన అపర ప్రజ్ఞావంతుడు రాష్ట్రం విడిపోగానే ఆంధ్రప్రదేశ్ వెళ్లిపోతారంటే కళ్ళల్లో నీళ్లు తిరిగాయి. అయితే 2014 నుంచీ 2023 దాకా అమలుపరిచిన పథకాలు, జరిగిన ప్రగతికి ఆ జ్ఞాని కారణం అనీ ముఖ్యంగా 24 గంటల కరెంటు ఇవ్వాలని ఆలోచనకు ఆద్యుడు ఆయనేనని మన ప్రస్తుత ముఖ్యమంత్రి అసెంబ్లీలో బాహాటంగా ప్రకటించటం మాత్రం చాలా సంతోషం కలిగించింది.

వీరు ఎక్కువగా ఆ మేధావి సలహాలనే పాటిస్తారు కాబట్టి ఇక తెలంగాణ ప్రగతిపథంలో పరుగెత్తడం ఖాయం. ఇక ఆంధ్రా సంగతి చెప్పనక్కరలేదు. ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ సలహాలతో, దర్శకుడు రాజమౌళి డిజైన్లతో ఇంద్రుడి అమరావతిని మించిపోయే రాజధాని ఆంధ్రకి రావడం ఖాయం! ఈ శతాబ్దంలో బీసీ 3వ శతాబ్దపు గ్రీకు తత్త్వవేత్త సోక్రటీస్ వంటి అత్యద్భుత జ్ఞానవంతుడు ఏపీలో అవతరించి ప్రపంచాన్ని ఉద్ధరిస్తాడని ముగ్గురు కాలజ్ఞానులు భవిష్యత్తు గురించి చెప్పినది మన కళ్లెదుట జరగడం నిజంగా మనందరి అదృష్టం!

నిశి రాత్రి.. తువర తువర సినుకులు కురుస్తున్నయి. తుంపర్ల జల్లులో మాదో గమ్యం తెలియని యాత్ర. పొద్దుగూకి గోరటిని కలిస్తే.. ఇక ఆ రాత్రంతా అంతు లేని జ్ఞాన సంచారమే! వీరభద్ర కవి పల్నాటి భాగవతంలోని వీరత్వం, గీర్వాణ మహాకవి జీవన్ముక్త మహారాజు జ్ఞాన ప్రబోధలు, చింతామణి యక్షగాన పద్యాలతో ఆ రాత్రి తెల్లారి పోవాల్సిందే. శ్రీనాథుని చాటు సాహిత్యం.. ఎరుకలి నాగన్న వేట చాతుర్యం.. తరిగొండ వెంగమాంబ కీర్తనల తత్త్వం.. తంగిరాల వారి గంటల పంచాంగం వరకు ప్రతిదీ మా సంగోష్టి వస్తువే.

## బొట్టుపెట్టినా వస్తలేరు!

వర్ధెల్లి వెంకటేశ్వర్లు

నేను, మారుతీసాగర్, గోరటితో కలిసి నల్లమల అడవులకు పోదామనుకున్నం. అక్కడి చెంచుల జీవనం, సాహసమే ప్రధాన ఇతివృత్తంతో నేనో సామాజిక చారిత్రక నవల రాస్తున్న. అందుకోసం నల్లమలకు వెళ్లటం తరుచు కృత్యం. గురువారం సాయంత్రం 5 గంటలకు బయల్దేరినం. మబ్బులు కమ్మే యాళ్లకు వెల్దండ గేటు దాటి దగ్గర దగ్గర కల్వకుర్తికి అందవచ్చినం. ఇంతలో హజారి రమేష్ ఫోన్ చేసి వాళ్ల ఊరికి పిలిచిండు. 'కారు తిప్పు.. ఛలో తుంగతుర్తి' అన్నడు గోరటి. మధ్యలో మరో జర్నలిస్టు మిత్రుడు అర్రోజు రమణ కలే వచ్చిండు.

కుందేళ్లు మేతకు మల్లే యాళ్లకు తుంగతుర్తి దాటినం. ఓ పిల్లబాట లాంటి రోడ్డుకు మళ్లి.. కంపదారు చెట్ల మధ్య నుంచి కారు మెల్లగా పల్లెదిక్కు కదులుతున్నది. ఊరంచుకు చెరువు. చెరువు కిందనే హజారి ఊరు. జీవకృత్యాల కోసం చెరువు కట్ట మీద దిగినం. ఊరు దిక్కు చూస్తే పల్లె ప్రశాంతంగా నిద్రపోతున్నది. ఆ సుషుప్తిలోంచి వాన నీళ్లతో ఇమిడిన మధు స్వరమేదో గాలిలో తేలియాడుతూ.. లీలగా మదిని స్పర్శిస్తోంది. శబ్ద తంత్రమేదో మంత్రమేసినట్టే మనిషిని ఆవహిస్తోంది. ఇక గోరటిని ఆపటం మా వశం కాలేదు. చీకటిని పునుకుకుంటా ఒక్కొక్క అడుగు వేస్తూ తూర్పు దిక్కుకు నడిచినం. అదో చిన్నపల్లె.. పేరు తూర్పు గూడెం. అంతా మట్టి మనుషులు. పొద్దంతా కాయకష్టం చేసుకొని పొద్దు కుంగిన వేళ గుంపు కట్టిన జనులు. దగ్గరకు పోతే సారా జోరు, సుట్ట కమురు గుప్పుమంటోంది. అబ్బయ్య గౌడు హార్మోనియం ఆడిస్తున్నడు. మూడు తరాల కింది పెట్టె అట. గౌడు ఒంటి మీది అంగికి ఎన్ని సిల్లులు పడ్డయో! హార్మోని పెట్టె తోలు రెల్లుకు అన్ని మాస్కెలున్నయి. బలమంతా కూరి వాయిస్తున్నడు కానీ, అది భారంగా పలుకుతున్నది. గొల్ల కొంరెల్లి గరుడాచల కథ అందుకున్నడు. గాత్రానికి తగ్గట్టు మద్దెల దరువు పడుతున్నది. అది గ్రామీణ కళాత్మక భావోద్వేగ ప్రదర్శన.

గోరటి వెంకన్న వాళ్లలో కలిసిపోయిండు. జానపదులతో లీనమయ్యిండు. నడిజామయ్యింది. అరె..! కట్ట కొమ్ము దాక వచ్చిన మనుషులు ఇప్పటి దాకా ఇంటికి రాకపోయిరని హజారి రమేష్ వెతుక్కుంటూ వచ్చిండు. అడ్డా ఆయనింటికి మారింది. మళ్లీ జానపద బాగోతం జోరందుకుంది. గోరటి రాగం ఎత్తిండు. బాగోతుల స్వరం మధుర శ్రావ్యమై తనువుకు తాకి ఒళ్లు ఊగింది. పల్లె జనులతో అంతా జత కలిసినం. పంటి కింద కొర్రమేను కూర జివ్వను, కల్మషం ఎరుగని పల్లె గాత్రం మనసును హాయిగా తడుముతుంటే..! సంతస తవనాలు తుంపర్ల వానతో సమ్మిళితమై ఆ రాత్రి గానామృతం కురిసినట్టుగా అనిపించింది.

అక్కడి నుంచి గద్దర్ అవార్డుల మీదికి చర్చ మళ్లింది. నంది అవార్డుల స్థానంలో గద్దర్ అవార్డులు ఇస్తామంటే.. సినిమావాళ్లు సప్పుడుజేస్తలేరని. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెగ బాధపడ్డ తీరు ప్రస్తావనకొచ్చింది. ప్రజా కళాకారుని అవార్డు తీసుకొమ్మని ఇంతలా ప్రాధేయపడాలా? అనురాగం, అవహేళన.. కోపం.. తాపం.. ధిక్కార సామాజిక కథలను అలవోకగా కైగట్టిన దళిత మహాబోధి గద్దర్. కళకు రంగులు పూసి, సాంకేతికతను నటనకు జోడించి మార్కెట్లో విక్రయించే సాంస్కృతిక వ్యాపారులు సినిమా వాళ్లు. ఇద్దరి మధ్య ఇంత పెద్ద అంతరం ఉంది. పొంతనెట్లా కుదురుద్ది. దుబాయ్ సెంటు బుడ్లు షోకేజుల్లో పెట్టుకొని మురిసిపోయే నటులకు.. చెమటలో పుట్టిన గద్దర్ అవార్డులు అందుకునే యోగ్యత, ఉనికి ఉందా? అనేది జవాబు తేలాల్సిన ప్రశ్న.

ఎన్.శంకర్, ఊడుగుల వేణు, ప్రకాష్‌రాజ్, పోసాని కృష్ణమురళి వంటి వాళ్లను మినహాయిస్తే.. మిగతా వాళ్లంతా సాంస్కృతిక వ్యాపారులే. పౌర సమాజానికి కాని, తెలంగాణ సృజన సమాజానికి కాని సేవలు చేసిన వాళ్లు కాదు. పోనీ, ఈ నేల పట్ల, ఇక్కడి గాలి పట్ల ప్రేమ ఉందా? మద్రాసు రాష్ట్రం నుంచి ఆంధ్ర రాష్ట్రం విడిపోయినప్పుడు సినిమావాళ్లు చెన్నైలో ఉండిపోయారు. అప్పుడు చెన్నై వాళ్ల అవసరం. ఆంధ్ర నుంచి తెలంగాణ విడిపోయాక హైదరాబాద్‌లో ఉంటున్నారు. ఇప్పుడు హైదరాబాద్ వాళ్ల అవసరం. కానీ, ఈ ప్రాంతం మీద ప్రేమ ఉండి కాదు.

**తెలుగు సినీ రంగం అంటే ఆంధ్రా పెత్తనం, అగ్ర కులాల గుత్తాధిపత్యమూ అనే సంగతిని మరువకూడదు. అయినా అదే అమ్మ జాతనో, కమ్మగున్నదనో తెలంగాణ పాలకులు మోకరిల్లితే చివరికి మిగిలేది అవమానమే.**

నంది అవార్డుల మార్పు ప్రతిపాదన ఇప్పటిదేమీ కాదు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తొలిసారి ప్రకటన చేసిండు. నంది అవార్డులను మార్చి వాటి స్థానంలో యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామి పేరు మీద సింహా అవార్డులు ఇద్దామని ప్రతిపాదన చేసిండు. కానీ, సినిమావాళ్లు బెట్టు చేశారు. తొలుత మార్పునకు ముందుకురాలేదు. తర్వాత వాళ్లు భయానికో, భక్తికో ముందుకొచ్చినా..! కేసీఆర్ పట్టించుకోలేదు. దానికి బదులుగా మట్టి మనుషుల సృజనపై దృష్టి పెట్టిండు. గ్రామీణ వృత్తి కళాకారులను ప్రోత్సహించే పని పెట్టుకున్నడు. రాష్ట్రవ్యాప్తంగా 2,661 మంది గ్రామీణ సృజనకారులను గుర్తించి నెల నెలా రూ.3,116 పింఛను ఇచ్చిండు. తెలంగాణ సాంస్కృతిక సారథిని బలోపేతం చేసి ఏటా రూ.16.17 కోట్ల బడ్జెట్ కేటాయించారు. 550 మంది కళాకారులకు ఉద్యోగాలిచ్చి పోషించారు. సాంస్కృతిక మండలి నుంచే అనేక కార్యక్రమాలు నిర్వహించి గ్రామీణ, ఔత్సాహిక కళాకారులను కేసీఆర్ ప్రోత్సహించిండు. తెలుగు సినిమాకు తెలంగాణ యాసను రాజభాషగా మార్చిండు. ప్రపంచ తెలుగు మహాసభలను ఘనంగా నిర్వహించి తెలంగాణ నేల సికలో ఎన లేని కీర్తి కిరీటం పొందిగారు.

బతిలాడి గద్దర్ అవార్డులు ఇవ్వాల్సినంత ఖర్మ తెలంగాణ ప్రభుత్వానికి ఏమొచ్చింది. వృత్తి కళాకారులు, జానపద కథకులు తెలంగాణ పల్లెల నిండా ఉన్నరు. తమ గానామృత స్వరాలు, స్వచ్ఛమైన నటనా కౌశలాలతో జన హృదయ కేదారాలలో సృజనాత్మక సాగుబడి చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం వీళ్లను వెతికి పట్టాలి. వీళ్ల ప్రతిభకు తులాభారం వేయాలి. గద్దర్ అవార్డులు అందుకునే స్థాయి, అర్హత నూటికి నూరుపాళ్లు వీళ్లకే ఉంది. అత్యున్నతమైన అవార్డులు అట్టడుగు స్థాయి అత్యుత్తమ సృజనకారులకు అందినప్పుడే గద్దర్ ఆత్మ సంతోషిస్తుంది.

---

**సుమారు 30 వేల మంది ప్రభుత్వ ఉపాధ్యాయులకు పదోన్నతులిచ్చిన సందర్భంగా, వారితో ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటుచేసి, తమ ప్రభుత్వం సాధించిన ఘనకార్యాన్ని వివరించారు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. అందులో ఎవరికీ అభ్యంతరం లేదు. కానీ, ఆ సమయంలో ప్రైవేటు ఉపాధ్యాయులనుద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడిన మాటలు, దశాబ్దాలుగా ప్రైవేటు టీచర్‌గా పనిచేస్తున్న నాలాంటి అనేకమంది ప్రైవేటు ఉపాధ్యాయులను తీవ్రంగా నిరాశపరచడమే కాకుండా అవమానించేలా ఉన్నాయి.**

# ప్రైవేటు టీచర్లు అంత తీసిపోయిండ్రా?

శ్రీ

ఇంటర్ పాస్ లేదా డిగ్రీ ఫెయిల్ అయిన విద్యార్థులతో ప్రైవేట్ పాఠశాలలు నిర్వహింపబడుతున్నాయని ఒక రాష్ట్ర ప్రభుత్వాధినేత స్వయంగా పేర్కొనడం ఏం సబబు? ఆయన అట్లా మాట్లాడవచ్చా? ఒకవేళ అదే నిజమైతే, డిగ్రీ ఫెయిలైన వారితో ప్రైవేటు బడులు నడుస్తుంటే, అది ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం కాదా? మరి సంబంధిత అధికారులు ఏం చేస్తున్నట్టు? ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల విద్యార్హతలతో పాటు టెట్ సర్టిఫికెట్లను ఏటా విద్యాశాఖ అధికారులు పరిశీలించిన తర్వాతనే, ప్రభుత్వం ఆ పాఠశాలకు గుర్తింపు ఇస్తుందన్న విషయం ముఖ్యమంత్రికి తెల్వకపోతే ఎట్లా? ఒకవేళ ఉపాధ్యాయుల, విద్యార్థుల సంఖ్య ఉండాల్సిన నిష్పత్తిలో లేకున్నా, పనిచేస్తున్న ఉపాధ్యాయుల అర్హతలలో లోపాలున్నా, వసతుల లేమి ఉన్నా, సంబంధిత జిల్లా అధికారులు ఆ పాఠశాల గుర్తింపును రద్దు చేయడం లేదా?

ప్రైవేటు ఉపాధ్యాయులు ప్రతి సంవత్సరం మూడు రకాల పరీక్షల్లో నెగ్గవలసి ఉంటుంది. 1.ప్రభుత్వానికి తమ అర్హతలను చూపించడం. 2.తాము పనిచేసే పాఠశాలకు మంచి ర్యాంకులు సంపాదించడం. 3.ఈ టీచర్ బాగా చదువు చెప్తాడన్న పేరును విద్యార్థుల్లోనూ, తల్లిదండ్రుల్లోనూ సంపాదించుకోవడం. ఏడాదికి 11 నెలలు మాత్రమే ఉద్యోగంలో ఉండే ప్రైవేటు టీచర్‌కు ఈ మూడూ సాధించకుంటే వచ్చే ఏడాది ఉద్యోగం ఉంటదో ఉండదో తెల్వదు! ప్రభుత్వ టీచర్లలా ఒకసారి ఉద్యోగం సంపాదిస్తే జీవితాంతం దిలాసాగా ఉండే పరిస్థితి కాదు వారిది. వారు ఎప్పటికప్పుడు అప్‌డేట్ కావడం తప్పనిసరి. ఈ విషయాన్ని విస్మరించిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ప్రైవేట్ పాఠశాలలో విద్యాబోధన చేసే ఉపాధ్యాయులు ఇంటర్ పాస్ లేదా డిగ్రీ ఫెయిల్‌గా ఉంటారనడం ఎంతవరకు సమంజసం? ఇది అరకొర జీతాలతో జీవన భారాన్ని మోస్తున్న ప్రైవేటు ఉపాధ్యాయులను అవమానించడం కాదా? అసలు రాష్ట్రంలోని ప్రజలందరినీ సమదృష్టితో చూడవలసిన ప్రభుత్వ అధినేత ప్రైవేటు ఉపాధ్యాయులనీ, ప్రభుత్వ ఉపాధ్యాయులనీ వేరుచేసి చూడటం ఎంతవరకు సబబు? ఉపాధ్యాయుడు అంటే విద్యాబోధన చేసేవారు అనే కదా అర్థం. అనేకానేక కారణాల వల్ల ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగం పొందనంత మాత్రాన అవమానింపబడాల్సిందేనా? సంఘటిత శక్తిగా మారి రాజకీయాలను శాసిస్తున్న ప్రభుత్వ టీచర్లంటే వారికి భయం, భక్తి ఉండటాన్ని అర్థం చేసుకోగలం. కానీ, దానికి ప్రైవేటు టీచర్లను అవమానించడం ఎందుకు? ఒకరిని గొప్ప చేయడానికి మరొకరిని అవమానించడం అవసరమా? తేనెటీగలతో పెట్టుకోవద్దు అనుకుంటున్న ముఖ్యమంత్రికి చలిచీమలు కూడా ప్రమాదకరమే అన్న విషయం తెలియదా?

**ప్రభుత్వ టీచర్లే అన్నిరకాలుగా సమర్థులైతే, ప్రైవేటు టీచర్లు డిగ్రీ ఫెయిల్ గాళ్లైతే మరి ప్రజలు తమ పిల్లలను ప్రైవేటు బడుల్లో చేర్పించడానికే ఎందుకు ముందుకొస్తున్నరు? నాణ్యమైన విద్య అందించకపోతే ఆయా పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఎందుకు పెరుగుతున్నట్టు?**

రాష్ట్రంలో ప్రైవేటు పాఠశాలల్లోనే విద్యార్థుల సంఖ్య అధికంగా ఉన్నదన్న విషయం సాక్షాత్తు ముఖ్యమంత్రే ఒప్పుకొన్నారు కదా. మరి ఇంటర్ పాస్, డిగ్రీ ఫెయిల్ ఉపాధ్యాయులను, చదువు చెప్పేందుకు అనర్హులని ముఖ్యమంత్రి ఎకసెక్కాలాడుతున్నవారినే సమాజం, తల్లిదండ్రులు ఎందుకు నమ్ముతున్నట్టు? ఇలా నమ్ముతున్న తల్లిదండ్రుల్లో ప్రభుత్వ ఉద్యోగులు కూడా ఉన్నారన్న విషయం నిజం కాదా! ప్రభుత్వాన్ని నడుపుతున్న వ్యక్తి ఈ విషయాలను గమనించాలా వద్దా? ఇవాళ ప్రైవేటు టీచర్లు, ప్రైవేటు బడులు లేకుండా కేవలం ప్రభుత్వ పాఠశాలలతోనే తెలంగాణ విద్య అవసరాలను ప్రభుత్వం తీర్చగలదా? ప్రభుత్వ టీచర్లు అంత సమర్థులే అయితే మళ్లీ టెట్ రాయడానికి ఎందుకు వెనుకాడుతున్నట్టు? వారిని ప్రభుత్వం ఎందుకు వెనకేసుకువస్తున్నట్టు? రాష్ట్రంలో పిల్లల విద్యావసరాలకు తగినట్టుగా ప్రభుత్వం పాఠశాలలను పెట్టదు. మెగా డీఎస్సీ లని హామీ ఇచ్చి మరీ మాట తప్పుతారు. రాష్ట్రంలో మంజూరు చేసే బీఈడీ సీట్లకు, నింపే టీచర్ పోస్టులకు పొంతన ఉండదు. మరి బీఈడీ పాస్ అయి, సర్కారీ ప్రభుత్వం దొరకక, విద్యాబోధనకు అర్హత తెచ్చుకున్న వ్యక్తి అటు ప్రభుత్వ ఉద్యోగమూ దక్కక, ఇటు మీతో మాటలు పడుతూ ప్రైవేటు ఉద్యోగం చేయలేక ఏం చేయాలి ముఖ్యమంత్రి గారూ!!

# మంటగలుస్తున్న సభా మర్యాద

బూడిద బిక్షమయ్య గౌడ్

***రాష్ట్రంలో అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న తీరు చూస్తుంటే వెగటు కలుగుతున్నది. ప్రజాస్వామ్య వ్యవస్థలు అపహాస్యమైపోతున్నాయా? అన్న అనుమానం వస్తున్నది. రాజకీయ విన్యాసాలతో, నేతల పరస్పర దూషణలతో చట్టసభలు రచ్చ సభలుగా మారిపోయాయి. రాజకీయాలు ఇంత నీచంగా తయారయ్యాయా? అన్న బాధ మనసును తొలిచేస్తున్నది. అధినాయకుడి ముందు స్వామిభక్తి ప్రదర్శించడం కోసం పోటీపడుతున్న నేతల పోకడలను చూస్తే వీళ్లు ప్రజాప్రతినిధులా, లేదా! అన్న భావన కలుగుతున్నది.***

ప్రజాస్వామ్యంలో చట్టసభలకు ఉండే ప్రాధాన్యం అంతాఇంతా కాదు. అవి ప్రజా సమస్యలు, ప్రజల వాణిని తెలియజెప్పే వేదికలు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి మాత్రం చట్టసభల మీద ఏ మాత్రం గౌరవం లేదు. ఎన్నికల తర్వాత జరిగిన మొదటి శాసనసభ సమావేశాల్లో అతి ఆర్భాటంగా తప్పుడు శ్వేతపత్రాలతో కేసీఆర్ సర్కార్‌ను బద్నాం చేయాలన్న దుర్గతప్ప తెలంగాణ భవిష్యత్తు నిర్మాణానికి, ప్రజల అభ్యున్నతికి పునాదులు వేయాలన్న సంకల్పం ఎక్కడా కనిపించలేదు. కొత్తగా అధికారంలోకి వచ్చిన రేవంత్ నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి ప్రణాళికలు, పాలసీల గురించి వివరించి ప్రజలకు భరోసా కల్పించాల్సిందిపోయి.. గత ప్రభుత్వం ఇట్ల చేసింది, అట్ల చేసింది అంటూ కేసీఆర్ సర్కార్‌పై దుమ్మెత్తిపోసే ప్రయత్నం చేసింది. శ్వేతపత్రాలపై చర్చలో బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్‌రావు ధాటికి అధికార పక్షం తెల్లమొహం వేసింది.

ప్రస్తుత సమావేశాల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై బీఆర్ఎస్ నిలదీయడంతో రేవంత్ సర్కార్ అంతర్మథనంలో పడిపోయింది. బడ్జెట్ సెషన్‌లో పద్దుల మీద జరగాల్సిన చర్చ హద్దులు దాటింది. తమ వైఫల్యాలను ప్రధాన ప్రతిపక్షం ఎండగడుతుంటే అధికారపక్షానికి ఆవేశమే మిగిలింది. సీరియస్ అంశాలపై సీనియర్ సభ్యులు మాట్లాడుతున్న ప్రతీసారి స్వయంగా ముఖ్యమంత్రే జోక్యం చేసుకొని విషయాన్ని పక్కదారి పట్టించడం ఈ అసెంబ్లీ సమావేశాల్లో తొలిరోజు నుంచే కనిపించింది. హోదాను మరిచి ముఖ్యమంత్రి, మంత్రులు

చిల్లర వ్యాఖ్యలకు దిగారు. సబ్జెక్ట్‌తో సంబంధం లేకుండా సభలో నోరుపారేసుకున్నారు.

రెండు పర్యాయాలు మంత్రిగా పనిచేసిన సబితా ఇంద్రారెడ్డిపై ముఖ్యమంత్రి దిగజారుడు వ్యాఖ్యలు చేశారు. ఆమెతో పాటు ఎమ్మెల్యే సునీతాలక్ష్మా రెడ్డిని ఉద్దేశించి మాటలు జారారు. 'నమ్మితే నిండా ముంచే అక్కలు' అంటూ మహిళా నేతల విశ్వసనీయతపై విషం కక్కారు. వారి మాట వింటే జూబ్లీ బస్టాండేనంటూ వీధి భాషను వాడారు. శాసన సభ సమావేశాలను వీక్షిస్తున్న వేలమంది ఈ వ్యాఖ్యలతో ఒక్కసారిగా విస్తుపోయారు. ఆ సంగతలా ఉంటే.. కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన దానం నాగేందర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై బూతులతో రెచ్చిపోయారు. 'నీ అమ్మ.. మిమ్మల్ని బయట తిరగనివ్వా' అంటూ స్పీకర్ ముందే వార్నింగ్ ఇచ్చారు. హైదరాబాద్ నగర అభివృద్ధిపై జరిగిన చర్చను ప్రారంభించిన దానం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పరుష పదజాలంతో దూషించారు. 'నీ యమ్మ.. తోలు త